सत्यमेव जयते

भारत के उपराष्ट्रपति
VICE-PRESIDENT OF INDIA

సందేశం

'శ్రీ సాంస్కృతిక కళాసారథి' సంస్థ అధ్యక్షుడు శ్రీ కవుటూరు రత్నకుమార్ గారికి,

తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూ మన కళలను, భాష ఔన్నత్యాన్ని, విశిష్టతను పరిరక్షించుకునే ప్రధాన లక్ష్యంతో సింగపూర్ కేంద్రంగా 'శ్రీ సాంస్కృతిక కళాసారథి' సంస్థను ప్రారంభించడం అభినందనీయం. భారతీయ సంస్కృతి, కళలకు అద్దంపట్టే విధంగా.. మన సంగీత, సాహిత్య, చిత్రలేఖన, నాట్య, నాటక, జానపదాలను ప్రోత్సహించడం.. భారత సనాతన సంప్రదాయాన్ని ప్రోత్సహించడం, భవిష్యత్ తరాలకు ఈ విలువైన సంపదను అందించడాన్ని కూడా ఈ సంస్థ లక్ష్యాలుగా నిర్దేశించుకోవడం ముదావహం. ఈ పవిత్రకార్యంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరినీ మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను.

సింగపూర్‌లో మన సంస్కృతిని, తెలుగువారిని ప్రోత్సహించడంతోపాటు ప్రపంచవ్యాప్తంగా తెలుగు భాష, సాహిత్యాభివృద్ధికి కృషి చేస్తున్న వర్ధమాన మరియు యువ కళాకారులు, రచయితలను ప్రోత్సహించాలన్న ఈ సంస్థ సత్సంకల్పం ప్రశంసనీయం.

కరోనా మహమ్మారి నేపథ్యంలో భౌతికంగా కలుసుకోలేని పరిస్థితుల్లో సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుంటూ ఆన్‌లైన్ వేదిక ద్వారా ప్రారంభోత్సవాన్ని నిర్వహించుకోవడం ముదావహం. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం, ఈ సందర్భంగా నిర్వహిస్తున్న 'అంతర్జాతీయ సాహిత్య సమ్మేళనం' విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నాను. ఈ కార్యక్రమంలో పాల్గొంటున్న 14దేశాల సాహితీప్రతినిధులకు శుభాకాంక్షలు. రానున్న రోజుల్లో ఈ సంస్థ సంకల్పిత లక్ష్యాలను చేరుకోవాలని శుభాశీస్సులు అందజేస్తున్నాను.

(ముప్పవరపు వెంకయ్యనాయుడు)

03 జూలై, 2020,

న్యూఢిల్లీ.